# SAMPLE QUESTION PAPER

**2011 – 2012**

**CLASS — XII**

**SUBJECT —TELUGU**

**Time : 3 Hrs.** **Max. Marks — 100**

---

‘ ఎ ’ విభాగం

**1.** అ. ఈ కింది పద్య పాదాలలో ఒక దానికి గణ విభజన చేసి పద్యలక్షణాలతో సమన్వయం చేయండి: **1 X 5 = 5**

**i.** దివిజక్ష్మారుహ ధేనురత్న ఘన భూతిన్ ప్రస్ఫురద్రత్నసా

**ii.** ఇవిదుస్సనేనుప్రేళ్ళం
దవిలి సగముద్రెవ్వి పోయి దక్కినయవి కొ

ఆ. కింది అలంకారాలలో రెండింటిని సోదాహరణంగా వివరించండి . **2 X 5 = 10**

**i.** అతిశయోక్తి అలంకారం

**ii.** ఉపమాలంకారం

**iii.** రూపకాలంకారం

**2.** ఈ కింది ఆంగ్ల గద్యాంశాన్ని తెలుగులోనికి అనువదించండి. **1 X 7 = 7**

**God is the ocean of virtues. If you are burning with any vice, take the holy dip into that ocean. God is within you, just like the fragrance in a flower, image in a mirror. Peace and happiness are credited in your account when god is remembered, but debited when he is forgotten.**

## 'బి' విభాగం

౨. కింది గద్యాంశం చదివి దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానం రాయండి. **5 X 2= 10**

బహుముఖ ప్రజ్ఞాశాలి, సంస్కృతాంధ్ర ప్రాకృతాది భాషావేత్త అయిన శ్రీనాథుడు తన పాండిత్య ప్రకర్షచేత ఆనాటి ఆంధ్ర రాజ్యనేతల అభిమానమును తేలికగా చూరగొనినాడు. అనేక గ్రంథ రచనలు గావించి ఇహపర సాధనములను అందినాడు. "చిన్నారి పొన్నారి చిరుత కూకటినాడే" గంధ రచనకు పూనుకొని వృద్ధాప్యదశ వరకు దానిని కొనసాగించినాడు. ప్రౌఢవయసులో రచించిన శృంగారనైషధ కావ్యము, సంస్కృత శ్రీహర్ష విరచిత నైషధ కావ్యమునకు అనువాదము.

శివభక్తి పరాయణుడైన శ్రీనాథుడు శివరాత్రి మహాత్మ్యము, కాశీఖండము, భీమ ఖండములలోనూ హరవిలాసములోనూ అనేక కథలను ఆధారంగా చేసుకొని శివభక్తినీ, శివమహాత్మ్యమును వర్ణించినాడు. గౌడ డిండిమభట్టును వాదములో ఓడించి ప్రౌఢ దేవరాయులచేత ముత్యాలశాలలో కనకాభిషేకమును చేయించుకొని కవి సార్వభౌమ బిరుదమును గ్రహించినాడు. భోగలాలసకు అలవాటు పడిన శ్రీనాథుని శరీరము ఓఢ్రరాజుల కాలములో అనేక కష్టములకు లోనై కాయలు కాచినవి.

కలము పట్టవలసిన చేతితో హలము పట్టవలసి వచ్చినది. ఓఢ్రరాజులు తెలుగు కవులను ఆదరించువారు కాకపోవుట వల్ల నడిరోడ్డుపై శ్రీనాథుని భుజస్కంథములపై నల్లరాయి ఎక్కినది. భూలోకంలో ఉండుట కష్టమనుచు "దివిజ కవివరుల గుండియలో దిగ్గురనగ" శ్రీనాథుడు అమరపురికి చేరినాడు.

ప్రశ్నలు:

**i.** శ్రీనాథుడు రచించిన శృంగారనైషధకావ్యము దేనికి అనువాదం? దానిని ఏ వయస్సులో రచించాడు?

**2.** శ్రీనాథుడు ఏ యే భాషలలో దిట్ట? రాజులచే అభిమానింపబడుటకు కారణమేమి?

**3.** శ్రీనాథుడు శివమహాత్మ్యమును వర్ణించిన కావ్యాలేవి?

**4.** శ్రీనాథుడు కనకాభిషేకమునకు ఎందుకు అర్హుడైనాడు?

**5.** వృద్ధాప్యంలో శ్రీనాథుడు అనుభవించిన కష్టాలేవి? ఆకష్టాలకు కారణమేమి?

## 'సి' విభాగం

**4.** ఈ కింది వానిలో ఏదేనా ఒక విషయాన్ని గురించి **200** పదాల్లో వ్యాసం రాయండి. **1 X 10 = 10**

- **i.** విద్యార్థులు – సంఘసేవ
- **ii.** మాతృభాషలో విద్యాబోధన
- **iii.** ప్రసారసాధనాలు.

## 'డి' విభాగం

**5.** ఈ కింది వానిలో ఒకదానికి అర్థ సందర్భాల్ని వివరించండి. **1 X 4 = 4**

**i.** మీ కాలినడక, మీపైన నీలాకాశం, మిమ్ము అలరిస్తూ అడవిపువ్వులు
**ii.** ఇంత భయంకర దృశ్యం ఏమార్కెట్టులోనూ కనిపించకపోవచ్చును.

**6.** కింది వాటిలో రెండు ప్రశ్నలకు సమాధానం రాయండి. 2×5 = 10

**i.** అజంతా చిత్రాలలో వ్యక్తమయ్యే భారతీయ జీవన సంస్కృతిని తెలియజేయండి?
**ii.** 'వచన కవిత' – పాఠ్యభాగం ఆధారంగా అభ్యుదయ కవితా తత్వాన్ని చర్చించండి?
**iii.** అన్నమయ్య పదకవితా పైశిష్ట్యాన్ని పేర్కొనండి?

**7.** ఈ కింది వానిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి. **1 X 8 = 8**

**i.** 'ఏవరుదొంగ' ? నాటికలోని సామాజికసందేశం విశ్లేషించండి?
**ii.** "వర్ణాంతర వివాహాలే – వర్ణవ్యవస్థకు పరిష్కారం" అంటూ ఈ నాటికలో రచయిత ఎలా నిరూపించాడు?

**8.** ఈ కింది వానిలో ఒక పద్యానికి ప్రతి పదార్థ తాత్పర్యాలను రాయండి. **1 X 8 = 8**

**1.** ఓటు యొకింత యేనియు సుయోధను చిత్తమునందు లేదు నీ
మాటలఁబోవునే దురభిమానము యెక్కుడు పూనుఁగాకయ
చ్చోటన సంగరంబులగు చొప్పులు పుట్టిన సైనఁబాండవుల్
పోటున కిచ్చగింతురొకొపోదురొ కానల నుండ నచ్యుతా.

2. గాలిని గౌరవింతుము సుగంధము పూసి; సమాశ్రయించుభృం
గాలకు విందు సేసెదము కమ్మని తేనెలు; మిమ్ము బోంట్లసే
త్రాలకు హాయి గూర్తుము; స్వతంత్రుల మమ్ములస్వార్థబుద్ధి
తాళుము త్రుంపబోవకుము; తల్లికి బిడ్డకు వేఱు సేతువే!

**9.** కింది వానిలో ఒక దానికి అర్థ సందర్భాలను వివరించండి **1 X 4 = 4**

**i.** నెత్తురు చేతిపూజ విశ్వాత్ముడు స్వీకరించునే?
**ii.** నీచ కర్మము నాకు నేడు సిద్ధించె.

**10.** కిందివానిలో ఒక ప్రశ్నకు జవాబు రాయండి. **1 X 8 = 8**

**i.** దశరధుని శాప వృత్తాంతాన్ని తెలియజేయండి?
**ii.** భక్తుడితో పుష్పాలు ఏమని అన్నాయి?

**11.** కిందివానిలో ఒక ప్రశ్నకు స్సమాధానం రాయండి. **1 X 8 = 8**

**i.** నవలా లక్షణాలను తెలిపి, పుట్టు పుర్వోత్తరాలను తెలపండి?
**ii.** శతక లక్షణాలు తెలిపి, నీతి శతకాల గురించి రాయండి?

**12.** కింది వానిలో ఇరువురిని గూర్చి పరిచయం చేయండి. **2 X 4 = 8**

**i.** ధూర్జటి
**ii.** శ్రీశ్రీ
**iii.** విశ్వనాథసత్యన్నారాయణ.

*************************************************************************